# శామీర్ పేట్ ఓఆర్ఆర్ పై ఘోర రోడ్డు ప్రమాదం

భోజనం చేస్తుండగా ఆగి ఉన్న ఆడీ కారును ఢీకొట్టిన కంటైనర్

ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి

లారీ డ్రైవర్ మద్యం మత్తులో వాహనం నడిపినట్లుగా పోలీసుల నిర్ధారణ

మౌలాలి, షేక్ పేట్ ప్రాంతానికి



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
మంగళవారం 17, మార్చి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10



# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయాలి

- బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్
- అభివృద్ధి పనులలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలి

కుత్బుల్లాపూర్ మార్చ్ 16(ప్రజా జ్యోతి ) జీహెచ్ఎంసీ పునర్విభజన అనంతరం ఏర్పడిన సర్కిళ్లు, వార్డుల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఈరోజు పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని వివిధ సర్కిళ్లకు చెందిన ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే శ్రీ కెపి.వివేకానంద్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీహెచ్ఎంసీ పునర్విభజన తర్వాత ఏర్పడిన నూతన వార్డుల్లో ప్రజల అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి, స్థానిక ప్రజలను భాగస్వామ్యులను చేస్తూ అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలోని అన్ని వార్డులలో సమగ్ర మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు రూపొందించి, ప్రజలకు అవసరమైన అన్ని సదుపాయాలను అందించాలన్నారు.మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్లు, స్మశాన వాటికలు, పార్కులు, నాలాలు, వీధిదీపాలు

# చిలకనగర్ హత్య కేసును చేదించిన ఉప్పల్ పోలీసులు



## - ఆరు గంటలలో ఇద్దరు నిందితుల అరెస్ట్

ఉప్పల్ మార్చ్ 16 ప్రజా జ్యోతి ఆదివారం సాయంత్రం 8:30 గంటలకు ఉప్పల్ పోలీస్ స్టేషన్‌కు డయల్-100 కాల్ వచ్చింది. చిలకానగర్‌లోని శ్రీనివాస హైట్స్ అపార్ట్మెంట్ దగ్గర రోడ్డు మీద 35 ఏళ్ల వ్యక్తి రక్తస్రావంతో మృతి చెందినట్లు సమాచారం వచ్చింది సమాచారం అందుకున్న వెంటనే పెట్రోల్ టీమ్ ఎస్‌హెచ్ఓ సంఘటనా స్థలానికి చేరుకున్నారు.అక్కడ 35 ఏళ్ల సుధీర్ అనే వ్యక్తి మృతి చెందినట్లు గుర్తించాము మృతుడు ఏఆర్ కానిస్టేబుల్ గా సిటీ సెక్యూరిటీ వింగ్ ( సి ఎస్ డబ్ల్యు )లో పనిచేస్తున్నాడు సుధీర్‌కు సంతోష్ కి 7-8 ఏళ్లుగా స్నేహితులు ఇద్దరూ తరచూ కలిసి మద్యం సేవించేవారు.మూడు

# నిబంధనలు పాటించినప్పుడే ప్రమాదాలు తగ్గుతాయి

## - మెడిసిటీలో భద్రతా అవగాహన కార్యక్రమం

మేడ్చల్, మార్చ్ 16 (ప్రజాజ్యోతి): ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధి ఘనపూర్లోని మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ విభాగం రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సైబరాబాద్ ట్రాఫిక్ విభాగానికి చెందిన జీడిమెట్ల ట్రాఫిక్ ఏసిపి కాడారు వెంకటరెడ్డితో పాటూ మేడ్చల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ ఈ కార్యక్రమంలో పాల్గొని రోడ్డులో సురక్షితంగా ఎలా మెలగాలి అన్న అంశంపై వివరించారు. ఈ కార్యక్రమంలో ముంద



# ప్రపంచవ్యాప్తంగా శాంతి కోరుదాం

-తాండూరులో ముస్లింలకు ఇఫ్తార్ విందు

-రంజాన్ శుభాకాంక్షలు చెప్పిన తాండూరు ఎమ్మెల్యే బీఎమ్ఆర్



**తాండూరు మార్చ్ 16 ప్రజా జ్యోతి :-** ప్రస్తుతం పవిత్ర రంజాన్ మాసంలో జరుగుతున్న యుద్ధాలు తక్షణమే నిలిపివేసి ప్రపంచవ్యాప్తంగా ప్రశాంతంగా ఉండేలా అల్లాహ్ ను ప్రార్థిద్దామని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం రోజు తాండూరు పట్టణంలోని క్లాసిక్ గార్డెన్స్ లో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముస్లింలకు ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సాముహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయాలి: బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**- అభివృద్ధి పనులలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలి.**



**కుత్బుల్లాపూర్ మార్చ్ 16(ప్రజా జ్యోతి )** జీహెచ్ఎంసీ పునర్విభజన అనంతరం ఏర్పడిన సర్కిళ్లు, వార్డుల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఈరోజు పేట్‌బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని వివిధ సర్కిళ్లకు చెందిన ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే శ్రీ కెపి. వివేకానంద్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీహెచ్ఎంసీ పునర్విభజన తర్వాత ఏర్పడిన నూతన వార్డుల్లో ప్రజల అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి, స్థానిక ప్రజలను భాగస్వామ్యులను చేస్తూ అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలోని అన్ని వార్డులలో సమగ్ర మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు రూపొందించి, ప్రజలకు అవసరమైన అన్ని సదుపాయాలను అందించాలన్నారు. మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్లు, స్మశాన వాటికలు, పార్కులు, నాలాలు, వీధిదీపాలు తదితర సదుపాయాలను సమర్థవంతంగా ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే వివిధ కాలనీలు, బస్తీలలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను గుర్తించి ప్రణాళిక బద్ధంగా వ్యయప్రణాళికలు రూపొందించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వాటిని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్. ఈ. శ్రీకాంతి, ఈఈ భద్రు, డీఈలు పాపమ్మ, అనురాగ్, విరాట్ రాజ్‌కుమార్, వసంత, బాలమురళీ, ఏఈలు సురేందర్ నాయక్, కళ్యాణ్, ప్రవీణ్ కుమార్, రవీందర్, కీర్తిరెడ్డి, సాయి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి జాతర కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ మార్చ్ 16(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి సర్కిల్ దూలపల్లి డివిజన్ లోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి జాతర కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రమరామిక మల్లికార్జున స్వామి వారి జాతర కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు దేవేందర్ యాదవ్, రవీందర్ (సంజీవ్) యాదవ్, పాక్స్ డైరెక్టర్ జీతయ్య, దుండిగల్ సర్కిల్ బీఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ శామీర్పేట్ రంగయ్య, దుండిగల్ సర్కిల్ యూత్ అధ్యక్షులు మైసిగారి శ్రీకాంత్, స్థానిక నాయకులు పెంటయ్య యాదవ్, రమేష్ యాదవ్, దేవేందర్ యాదవ్, పవన్ యాదవ్, యాదయ్య యాదవ్, మదన్ యాదవ్, నరేందర్ యాదవ్, శ్రీశైలం యాదవ్, మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులు త్వరగా పరిష్కరించాలి

**- కలెక్టర్ దీపక్ తివారి**



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 16(ప్రజా జ్యోతి):** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి మొత్తం 119 దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణికి జిల్లాలోని సుదూర ప్రాంతాల నుంచి ప్రజలు సమస్యల పరిష్కారం కోసం వస్తారని, ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి అవసరమైన విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పెండింగ్ ఫిర్యాదులను నిర్ణీత కాలంలో పరిష్కరించి స్పష్టమైన నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అలాగే 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి సంబంధించి గ్రామ, మండల, మున్సిపాలిటీ, జిల్లా స్థాయిలో నిర్వహించిన కార్యక్రమాల ఫోటోలు తోపాటు వివరాలను ప్రతిరోజూ జిల్లా వాట్సాప్ గ్రూపులో అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ హార్స్ చౌదరి, జెడ్పీ సీఈఓ సుధీర్, ఆర్డీవో వాసు చంద్ర తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విద్యా శాఖ అధికారుల నిర్లక్ష్యం

**- కూకట్ పల్లి ఎం ఈ ఓ కార్యాలయం ముందు ధర్నా**

**- అనంతరం వినతి పత్రం అందజేత**

**- యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి బ్యాగారి వెంకటేష్ మాట్లాడుతూ**






**కూకట్ పల్లి, మార్చి 16 (ప్రజా జ్యోతి) :** న్యూ ఎరా హైస్కూల్ విద్యార్థులకు సెల్ఫ్ సెంటర్ కాకుండా వేరే సెంటర్ లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విదంగా చర్యలు తీసుకోవాలి. కూకట్ పల్లి మండలంలోని న్యూ ఎరా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అదే పాఠశాలలో 10వ తరగతి పరీక్షలు రాసేలా పరీక్ష కేంద్రం నిర్వహించడాన్ని యుఎస్ఎఫ్ఐ, టిపివైఎఫ్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కమిటీలు తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. న్యూ ఎరా పాఠశాల యజమాన్యం కూకట్ పల్లి విద్య శాఖ అధికారులు ఇద్దరు కలిసే ఇలా సెల్ఫ్ సెంటరు విద్యార్థులకు వచ్చేలా చేశారని టిపివైఎఫ్ ఆరోపిస్తుంది. విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ విద్యా సంస్థల దగ్గర లంచాలు తీసుకొని వారికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని మాకు అనుమానం ఉంది. ప్రైవేటు విద్యా సంస్థలు ర్యాంకుల శాతం పెంచుకోవడానికి వారి స్వార్థం కోసం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దని తెలియజేస్తున్నాం. ఈ న్యూ ఎరా పాఠశాల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని కోరుతున్నాము. జిల్లాలో ఎక్కడెక్కడ ఇలా సెల్ఫ్ సెంటర్లలో విద్యార్థులకు పరీక్ష కేంద్రం నిర్వహిస్తున్నారో పూర్తి విచారణ జరపాలని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ ని కోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపివైఎఫ్ నాయకులు సతీష్ విసికె పార్టీ అధికార ప్రతినిధి తెలంగాణ శ్యామ్ నాయకులు చిట్టి, ధర్మా బాయ్, రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

డిమాండ్స్

1. వెంటనే న్యూ ఎరా పాఠశాల విద్యార్థులకు వేరే పరీక్ష కేంద్రంలో పరీక్షలు నిర్వహించాలి.
2. ప్రైవేట్ విద్యాసంస్థకు సెల్ఫ్ సెంటర్ వచ్చేలా సహకరించిన కూకట్ పల్లి విద్యాశాఖ అధికారులను సస్పెండ్ చేయాలి.
3. సెల్ఫ్ సెంటరు పరీక్ష కేంద్రం నిర్వహించే విధానాన్ని వెంటనే రద్దు చేయాలి.
4. వచ్చే సంవత్సరం న్యూ ఎరా (ఎస్ఎస్సి) పరీక్షా కేంద్రం రద్దు చేయాలి.

భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలి.

# ఖాళీ బిందెలతో మహా నగరాన్ని ముట్టడిస్తాం!

**- అధికార పార్టీపై బిఆర్ఎస్ నేతలు ఫైర్**

**- నీటి సమస్య పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున నిరసనలు చేస్తాం**

**- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేత భాస్కర్ యాదవ్**




**మేడ్చల్, మార్చి 16 (ప్రజాజ్యోతి):** మూడు రోజుల వ్యవధిలో మేడ్చల్, పూడూరు – కిష్టాపూర్ డివిజన్లలో ప్రజలు పడుతున్నటువంటి నీటి సమస్యకు పరిష్కారం చూపకుంటే పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలతో కలిసి ఖాళీ బిందెలతో అసెంబ్లీని ముట్టడిస్తామని మేడ్చల్ బిఆర్ఎస్ నేత భాస్కర్ యాదవ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ.. జిహెచ్ఎంసిలో మేడ్చల్ విలీనం తర్వాత ప్రజలకు అనేక ఇక్కట్లు తప్పడం లేదని అన్నారు. గత వారంలో మేడ్చల్ ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యపై నిరసన వ్యక్తం చేసి డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రం అందజేశామని, అప్పుడు రెండు మూడు రోజుల్లో నీటి సమస్య పరిష్కరిస్తామని చెప్పి వారం రోజులు గడుస్తున్నా సమస్య పరిష్కరించకపోవడంపై భాస్కర్ యాదవ్ ఫైరయ్యారు. ప్రజలకు కల్పించాల్సిన మౌలిక వసతులను అందించడంలో అధికారులు క్షేత్రస్థాయిలో విఫలమయ్యారని ఆరోపించారు. మేడ్చల్, పూడూరు – కిష్టాపూర్ డివిజన్ల పరిధిలో పొంగిపొర్లుతున్న డ్రైనేజీలు, గుంతల రోడ్లు, ఎక్కడపడితే అక్కడ పేరుకు పోతున్న చెత్తకుప్పల మధ్య స్థానిక ప్రజలు జీవనం గడుపుతున్నారని, పూర్తిగా పారిశుద్ధ్యం పడకేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ, అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి మేడ్చల్ లో ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున హైదరాబాద్ మహానగరాన్ని, అసెంబ్లీని, జలమండలిని ఖాళీ బిందెలతో ముట్టడిస్తామని హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి సంబంధిత అధికారులకు పలుమార్లు నీటి సమస్య పరిష్కరించాలని కోరినప్పటికీ కావాలనే నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీ కావున మేడ్చల్ ప్రజల కష్టాలు తీర్చాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని భాస్కర్ యాదవ్ సూచించారు. కార్యక్రమంలో.. మేడ్చల్ మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఆకిటి నవీన్ రెడ్డి, మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దయానంద యాదవ్, విష్ణు చారి తదితరులు పాల్గొన్నారు..

# అమెరికా సామ్రాజ్యవాదం నశించాలి

**- పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి.**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.**



**కుత్బుల్లాపూర్ మార్చ్ 16(ప్రజా జ్యోతి )** అమెరికా ఇజ్రాయేల్ చేస్తున్న యుద్ధలు ఆపాలని, యుద్ధం వల్ల పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని కోరుతూ నేడు రాష్ట్ర పార్టీ పిలుపు లో భాగంగా సిపిఐ ఆధ్వర్యంలో జగతగిరిగుట్ట అవుట్ పోస్ట్ వద్ద ఖాళీ గ్యాస్ సిలిండర్ లను ప్రదర్శించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడుతూ ప్రపంచంలోని అన్ని దేశాలు తన గుప్పెట్లో ఉండాలని అన్ని సంపదలన్నీ అమెరికా చేతిలో ఉండాలని భావిస్తూ ట్రంప్ చేస్తున్న యుద్ధోన్మాద చర్యలను ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రజలు ఖండిస్తున్నారని ప్రపంచంలో శాంతి నెలకొల్పాలుని కోరుతూ దేశవ్యాప్తంగా ప్రపంచవ్యాప్తంగా ప్రజలు నిరసనలు ప్రదర్శనలు చేస్తున్నారని అందులో భాగంగానే సిపిఐ ఆధ్వర్యంలో యుద్ధోన్మాదం నశించాలి –ప్రపంచ శాంతి వర్ధిల్లాలి, యుద్ధం వల్ల పెరిగిన గ్యాస్ సిలిండర్ల ధరలను మరియు నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని, గ్యాస్ సరఫరా లో జరుగుతున్నటువంటి ఆలస్యాన్ని అరికట్టాలని, బుక్ చేసిన వెంటనే వచ్చేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం జరిగింది. కొంతమంది దీన్ని అమెరికా ఇజ్రాయిల్ మరియు ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం గా భావిస్తూ మనకి ఏమి సంబంధం లేదని మనకు ఏలాంటి నష్టం లేదని భావించి యుద్ధం వద్దన్నవాళ్లను ఇరాన్ వెళ్ళండి అన్నవాళ్లు గ్యాస్ ధర పెరిగితే యుద్ధం వల్ల పెరిగిందని సమాధానాలు ఇస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని యుద్ధము ఎక్కడ జరిగినప్పటికీ అంతిమంగా నష్టపోయేది 99% ఉన్నటువంటి పేద మధ్యతరగతి ప్రజలే కాబట్టి వెంటనే అశాంతికి కారణమైతున్నటువంటి యుద్ధాన్ని ఆపి శాంతిని నెలకొల్పాలని డిమాండ్ చేయడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఆటంకం లేదని ప్రగల్బాలు పలుకుతున్నప్పటికీ అసలు గ్యాస్ బుకింగ్ కావట్లేదని ఒకవేళ బుకింగ్ అయితే సిలిండర్ పైన 100 నుండి 200 వరకు అదనంగా వసూలు వసూలు చేస్తున్నారని కావున ప్రభుత్వంలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు ప్రజలు ఎదురుకుంటున్న వాస్తవ పరిస్థితులను తెలుసుకొని మాట్లాడాలని ఏదో రాజకీయ పబ్బం గడుపుకోవడానికి అబద్ధాలు మాట్లాడితే ప్రజలు తిరగబడతారని కావున ప్రజలు ఇప్పుడు ఎదుర్కొంటున్నటువంటి తక్షణ సమస్య అయినటువంటి ధరల పెరుగుదలను అరికట్టాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారత జాతీయ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు హైమావతి పార్టీ మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వి శ్రీనివాస్ మండల కోశాధికారి సదానంద్ శాఖ కార్యదర్శి సహదేవరెడ్డి ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు శాఖ సభ్యులు ఇమామ్ రవి సామెల్ కొండయ్య విజయ్ యాదగిరి లతోపాటు తదితరులు పాల్గొనడం జరిగింది.

# గ్రామం అభివృద్ధి పథంలో పురోగమించడమే లక్ష్యం

- సర్పంచ్ బాసాని బుచ్చిరెడ్డి
- పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక ప్రత్యేక శ్రద్ధ
- ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం
- ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధికి మరింత ప్రాధాన్యత



**యాచారం, మార్చి 16 (ప్రజాజ్యోతి):** ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామపంచాయతీ పాలకవర్గం తోడ్పాటుతో గ్రామం అభివృద్ధి పథంలో పురోగమించేలా అన్ని విధాల కృషి చేస్తున్నామని సర్పంచ్ బాసాని బుచ్చిరెడ్డి చెప్పారు. గున్గల్ లో గ్రామాభివృద్ధితో పాటు పారిశుద్ధ్యం, పరిశుభ్రత, ప్రజా సమస్యల పరిష్కారంపై ఆ గ్రామ సర్పంచ్ మాట్లాడారు. గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యతను ఇస్తూనే అభివృద్ధిలో భాగంగా పరిశుభ్రతకు ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఉప సర్పంచ్ మచ్చ అనిల్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి శోభారాణి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తూనే గ్రామ పరిశుభ్రతలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని వార్డులలో పరిశుభ్రత చర్యలు చేపట్టడంతో పాటు తమ దృష్టికి వచ్చిన ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని చెప్పారు. రోడ్లు, డ్రైనేజీలు, బహిరంగ ప్రదేశాలు, ఇతర ప్రధాన కూడళ్లలోనూ పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలను ఎప్పటికప్పుడు పంచాయతీ సిబ్బందిచే పరిశుభ్రం చేయిస్తున్నామని చెప్పారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వెయ్యొద్దని, చెత్త రహిత గ్రామమే ప్రధాన ధ్యేయం అన్నారు. పరిసరాల పరిశుభ్రతగా ఉంచుకునేలా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని చెప్పారు. ఎమ్మెల్యే సహకారంతో మౌలిక వసతుల కల్పనతో పాటు గ్రామం అభివృద్ధిలో మరింత పురోగమించేలా అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.

# కెమెరా లను ప్రారంభించిన రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్ మార్చ్ 16 ప్రజా జ్యోతి** ఉప్పల్ డివిజన్ వెంకటేశ్వర కాలనీ (పోచమ్మ టెంపుల్) ఏర్పాటు చేసిన సీసీ కెమెరా ప్రారంభోత్సవం లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి సీసీ కెమెరా ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా శ్రీ రజిత పరమేశ్వర్రెడ్డి మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతలను కాపాడటంలో సీసీ కెమెరాల ముఖ్యపాత్ర పోషిస్తునాయని. నేటి ఆధునిక కాలంలో నేరాలను తగ్గించడానికి మరియు ప్రజల్లో భద్రతా భావన పెంచడానికి సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగకరంగా మారాయి అని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పరిసర ప్రాంతాల్లో జరిగే అనుచిత కార్యకలాపాలను గుర్తించడంలో సహాయపడతాయి అన్ని అలాగే ప్రజలు సురక్షితంగా జీవించేందుకు ఈ వ్యవస్థ ఒక ముఖ్యమైన అడుగు అని తెలిపారు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కాలనీ వాసులకు సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేసారు. మన ప్రాంతం ఎల్లప్పుడూ శాంతి భద్రతలతో అభివృద్ధి చెందాలని కోరుకుంటూ ఈ సీసీ కెమెరా ప్రారంభోత్సవాన్ని రావడం చాలా సంతోషంగా ఉంది అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కేతిరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రెసిడెంట్ నంగి శ్రీనివాస్ జనరల్ సెక్రెటరీ మిట్టపల్లి శ్రీనివాస్, ట్రెజరర్ సతీష్ కుమార్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ జక్కుల సంపత్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ విజయేంద్ర రాజు లింగంపల్లి రామకృష్ణ, సల్ల ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, మరియు ఇతర కాలనీవాసులు పాల్గొన్నారు

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

- మున్సిపల్ చైర్మన్ దేవర సమతా వెంకట్ రెడ్డి
- 14వ వార్డులో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం




**చేవెళ్ల మార్చి 16(ప్రజా జ్యోతి):** పరిశుభ్రమైన పరిసరాలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 14 వ వార్డులో నిర్వహించిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, కౌన్సిలర్లు బండారి శైలజ ఆగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్‌తో కలిసి వార్డులో పర్యటించి చెత్తా చెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చైర్మన్ సమతా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యకరమైన జీవనానికి కీలకమన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంబిప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. చెత్తను రోడ్లపై వేయకుండా తడి--పొడి చెత్తను వేరు చేసి చెత్త బండిలో వేయాలని సూచించారు. పరిసరాల్లో నీరు నిల్వ ఉంటే దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందన్నారు. కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్ మాట్లాడుతూ.. వార్డు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బ్యాగరి రాములు, కౌన్సిలర్ తాళ్లపల్లి నర్సింలు, నాయకులు మద్దెల జంగయ్య, గజ్జెల యాదయ్య, బాలకృష్ణ, అధికారులు రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నిక ఏకగ్రీవం

## అధ్యక్షులుగా తేరటి భరత్ కుమార్ ముదిరాజ్ ఎన్నిక

## మత్స్యకారుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి

**యాచారం, మార్చి 16 (ప్రజాజ్యోతి):** మొండిగౌరెల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో సోమవారం ముదిరాజ్ సంఘం భవనంలో జిల్లా ఎన్నికల అధికారి సామ్సన్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. సంఘం సభ్యుల సమక్షంలో 9 మంది మేనేజింగ్ కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తదనంతరం అధ్యక్షులుగా తేరటి భరత్ కుమార్ ముదిరాజ్, కార్యదర్శి గా గుడాల వెంకటేశ్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా కర్నాటి కళ్యాణ్ ముదిరాజ్, కమిటీ మెంబెర్స్ గా తీగల దశరథ, సంగెం రవి, మదం జంగయ్య, మేకల యాదయ్య, గుడాల రాములు, సంగెం శ్రీకాంత్ ఎన్నికయ్యారు. ఎన్నికైన వారందరినీ సన్మానించారు. మత్స్యకారుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని భరత్ తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు గంగనమోని రమేష్, పెద్దమ్మ యాదయ్య, కర్నాటి నరేష్ పాల్గొన్నారు.



## దూలపల్లి లోని శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివారి కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ మార్చ్ 16(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దూలపల్లి లో గల శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్ హాజరయ్యి ఆ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ మల్లికార్జున స్వామి ఆశీస్సులు కృపా కటాక్షాలు, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉన్న రేణుక ఎల్లమ్మ తల్లిని మరియు చిత్తారమ్మ దేవి అమ్మవారిని దర్శించుకున్నారు.. అనంతరం అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ శాలువాతో సత్కరించి ఆ అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చింతల సాయి యాదవ్, రమేష్ యాదవ్, దేవేందర్ యాదవ్, అందే మహేష్ యాదవ్ మరియు కాంగ్రెస్ నాయకులు శివకుమార్ గౌడ్, ప్రశాంత్ గౌడ్, జిమ్మీ దేవేందర్, డప్పు నరేందర్ మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

## 9వ డివిజన్ మేడిపల్లి కాలనీల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- జోనల్ కమిషనర్‌కు తుంగతుర్తి రవి వినతి



**ఉప్పల్ మార్చ్ 16 ప్రజా జ్యోతి** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని 9వ డివిజన్ మేడిపల్లి కాలనీల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఉప్పల్ జోనల్ కమిషనర్‌కు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి నేతృత్వంలో సాయి ప్రియ నగర్, ఐ ఐ సి టి కాలనీ, ధరణి కాలనీల అధ్యక్షులు, స్థానిక నివాసితులు సోమవారం జోనల్ కమిషనర్ కార్యాలయం లో ఎస్ ఈ హరికిషోర్ ఏ ఎం సి ఆనంద్ కుమార్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ?ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ మేడిపల్లిలోని సాయి ప్రియ నగర్, ఐఐసిటి కాలనీ, ధరణి కాలనీలు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలలో సరైన రోడ్లు లేక, ఉన్నవి పూర్తిగా గుంతలమయమై వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,? డ్రైనేజీ వ్యవస్థ లేకపోవటం వల్ల మురుగు నీరు రోడ్లపైనే నిలిచిపోయి అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, పెరిగిన జనాభాకు అనుగుణంగా మంచినీటి సరఫరా పెంచాలని, కొత్త పైప్‌లైన్లను వెంటనే విస్తరించాలని వినతి పత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి, జైహింద్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, యాసారం నాగేష్, వెంకటేష్ గౌడ్, చిలుముల అజయ్ రెడ్డి, బత్తుల వెంకటేష్ గౌడ్, సాయిరాం గౌడ్ మరియు కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు కమిటీ సభ్యులు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో నివాసితులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో జర్నలిస్ట్ నాగేష్ కు గాయాలు

### గాయపడిన స్నేహితునికి స్నేహితుల అండ

### సాయం అందజేసిన ఎస్ఎస్సి బ్యాచ్ స్నేహితులు



**యాచారం, మార్చి 16 (ప్రజాజ్యోతి):** ఆపదలో ఉన్న తన స్నేహితునికి స్నేహితులు సాయం అందించి అండగా నిలిచారు. నందివనపర్తి గ్రామానికి చెందిన జర్నలిస్ట్ ముచ్చర్ల నాగేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. గాయపడిన నాగేష్ ఇబ్రహీంపట్నంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న 2003 – 2004 ఎస్ఎస్సి బ్యాచ్ కి చెందిన నాగేష్ స్నేహితులు గాయపడిన తమ మిత్రుడికి ఎలాగైనా సాయం అందించాలని సంకల్పించుకున్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నాగేష్‌ను సోమవారం స్నేహితులు పరామర్శించి ధైర్యం వహించాలని ఓదార్చి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్నేహితులంతా కలిసి పోగుచేసిన ఆర్థిక సహాయాన్ని నాగేష్‌కు అందజేశారు. తమ ఆర్థిక సహాయంతో నాగేష్ ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని స్నేహితులు ఆకాంక్షించారు. అనంతరం వైద్యుల్ని కలిసి నాగేష్ కు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలపై చేస్తున్న మోసం

**ప్రజలు నిజాలు తెలుసుకొని కాంగ్రెస్ పార్టీపై నమ్మకం కోల్పోయారన్న బిజెపి నాయకులు**

**ఉప్పల్ సర్కిల్ డిసి ని ఎమ్మార్వోను కలిసిన ఉప్పల్ బిజెపి డివిజన్ అధ్యక్షుడు మార్నెని ఫణిందర్**





**ఉప్పల్ మార్చ్ 16 ప్రజా జ్యోతి** ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మారినేని ఫణింద్ర ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు జిల్లా పార్టీ సూచన మేరకు స్థానిక సమస్యల పైన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన విషయంలో సోమవారం ఉప్పల్ మండల రెవెన్యూ అధికారి కి డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు ఫణింద్రమాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగింది కానీ వాటిలో ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు కాలేదు ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్ నిరుద్యోగ భృతి వృద్ధాప్య వితంతు దివ్యాంగులకు పెన్షన్లు కళ్యాణ లక్ష్మి పేదలకు గృహ నిర్మాణ పథకం రైతులకు రైతు భరోసా భూ సమస్యలు పరిష్కారం వంటి అనేక హామీలు ఇప్పటికీ అమలు కావడం లేదు ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకొని ఓటు వేసిన ప్రజలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు అలాగే నివాస ఆదాయ కుల ధ్రువీకరణ పత్రాలు జారీలో తీవ్ర జాప్యం జరుగుతుంది అలాగే జిహెచ్ఎంసి విషయంలో ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణ మౌలిక సదుపాయాలు వీధి దీపాల వంటి ప్రాథమిక సదుపాయాలు సరైన విధంగా అందరం లేదు ఈ సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు డివిజన్ ప్రధాన కార్యదర్శులు తీగ విఠల్ రావు ముదిరాజ్ నామ శ్రవణ్ సీనియర్ నాయకులు జూలూరి శ్రీధర్ గుప్తా యువమోర్చా నాయకులు ఆడెపు రమేష్ వెంకట్ నిశాంత్ విక్రమ్ సాయి నగేష్ సంధ్య అభిరామ్ తదితరులు పాల్గొన్నారు

## నవరంగ్ గూడ లో రంజాన్ తోఫాలను పంపిణీ చేసిన పరమేశ్వర్ రెడ్డి ఆకారపు పటేల్

**ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు.**




**ఉప్పల్ మార్చ్ 16 ప్రజా జ్యోతి** ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందమూల పరమేశ్వర్ రెడ్డి రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండీ . థౌఫిక్ ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ ఆకారపు అరుణ్ పటేల్ రామంతపూర్ డివిజన్ ప్రెసిడెంట్ ఎండీ రఫీక్ ,మసీద్ ప్రెసిడెంట్ . సదక్ గౌరీ సహాబ్,మసీద్ జనరల్ సెక్రటరీ నాగూర్ వలి సహాబ్,కాజా మౌళివి సహాబ్,నవరంగా గూడా ప్రెసిడెంట్ షేక్ అబ్బు బాబా, నవరంగా గూడా జనరల్సెక్రటరీ షేక్జైజర్అహ్మద్, కాంగ్రెస్ నాయకులుషబ్బీర్ ,జంగీర్,ముస్తఫా,రాజీవ్ రెడ్డి ,అరుణ్ సాయి, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కిషోర్ రఘు గడ్డ నరసింహ నరేందర్ ,మున్నా,పాషా, అలీ బాలయ్య,కరిపాపవన్ ,భాస్కర్,సందీవ్ ,కిశోర్,సురేష్,బి . భాస్కర్,భాను,జి. అశోక్,గడ్డంసురేష్, శంకర్ఏ .ప్రశాంత్,సతయ్య ,మల ్లయ్య,నాగచారీ,చోటు,సుమిత్,మిట్టు, నవీన్ మహిళానాయకులులక్ష్మి,ధనలక్ష్మి ,సంధ్య,పావని,శ్రావణి,విజయ,సునీత,శోభ, ధన శ్రీ,కిరణ్ మై, ప్రవీణ మసీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ఇంటి వెనుక ముగ్గు పోస్తే ఇసుమంతైనా చెప్పరా...?

**- కౌన్సిల్ సమావేశంలో విష్ణువర్ధన్ రెడ్డి ధ్వజం**
**- సమాచారం ఇవ్వని అధికారి మణిదీప ను సస్పెండ్ చేయాలని డిమాండ్**
**- నన్ను సస్పెండ్ చేయించే అధికారం నీకెక్కడిది.....?**
**- ఎదురు సమాధానం ఇచ్చిన అధికారి మణిదీప**
**- చైర్మన్, కమిషనర్ జోక్యంతో సద్దుమనిగిన వాగ్వాదం**





**శామీర్ పేట్, మార్చి 16,(ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ పథకాలకు తమకు సమాచారం ఇవ్వడం లేదని జగన్ గూడ 13వ వార్డ్ కార్యాలయం కౌన్సిలర్ చందుపట్ల విష్ణువర్ధన్ రెడ్డి ధ్వజమెత్తారు. సోమవారం మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జామ్ రవి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కౌన్సిలర్ చందుపట్ల విష్ణువర్ధన్ రెడ్డి మున్సిపల్ అధికారి మణిదీపల మధ్య మాటల యుద్ధం కొనసాగింది. రాత్రికి రాత్రి కౌన్సిలర్ కు తెలియకుండా వార్డు పరిధిలో ఇందిరమ్మ ఇంటికి ముగ్గు పోయడం ఏంటని...? కౌన్సిలర్ విష్ణువర్ధన్ రెడ్డి కమిషనర్ ను నిరదీశారు. తమ వార్డులో జరిగే అభివృద్ధి కార్యక్రమానికి నాకు సమాచారం ఎందుకు ఇవ్వలేదని మణిదీపపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన సమావేశంలో కలెక్టర్ స్పష్టంగా తెలియజేస్తూ స్థానిక కౌన్సిలర్ లకు సమాచారం ఇవ్వాలని తెలిపినట్లు గుర్తు చేశారు. ప్రజలు ఎన్నుకున్న కౌన్సిలర్ కు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో సమాచారం ఇవ్వలేదని, కలెక్టర్ ఆదేశాలు కూడా దిక్కరించినందుకు మున్సిపల్ అధికారి మణిదీప ను సస్పెండ్ లేదా డిస్మిట్ చేయాలని కమిషనర్ ను కోరారు. ఇట్టి విషయమై మున్సిపల్ అధికారి మణిదీప వివరణ ఇస్తూ ప్రభుత్వం ద్వారా మంజూరైనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు పోయడానికి స్థానిక నాయకులు నాపై ఒత్తిడి తెచ్చారని అందుకే రాత్రికి రాత్రి ముగ్గు పోయాల్సి వచ్చిందని వివరణ ఇచ్చారు. కౌన్సిలర్ విష్ణువర్ధన్ రెడ్డి చేసిన డిమాండ్ కు మణిదీప బదులిస్తూ.... నన్ను డిస్మిస్, సస్పెండ్ చేయించడానికి నీకేం అధికారం ఉందని కౌన్సిలర్ చందుపట్ల విష్ణువర్ధన్ రెడ్డిని మణిదీపా ప్రశ్నించారు. దీంతో కౌన్సిల్ సమావేశం ఒకింత గందరగోళం సృష్టించారు. దీంతో కమిషనర్ పవన్ కుమార్, మున్సిపల్ చైర్మన్ జాం రవి కలుగజేసుకొని మాట్లాడుతూ....సంక్షేమ పథకాలకు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు కౌన్సిలర్లకు అందజేస్తామని ఇకపై ఏలాంటి తప్పులు జరగవని కౌన్సిలర్లు అందరూ ఇది మొదటి తప్పుగా భావించి క్షమించాలని కమిషనర్ కౌన్సిలర్లు కోరారు. ఇట్టి విషయంపై మరోసారి జరిగితే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని సదర్ కౌన్సిలర్ శాంతించారు. తర్వాత సభను సజావుగా కొనసాగించారు.

# చిలకనగర్ హత్య కేసును చేదించిన ఉప్పల్ పోలీసులు

**- ఆరు గంటలలో ఇద్దరు నిందితుల అరెస్ట్**



**ఉప్పల్ మార్చ్ 16 ప్రజా జ్యోతి** ఆదివారం సాయంత్రం 8:30 గంటలకు ఉప్పల్ పోలీస్ స్టేషన్‌కు డయల్-100 కాల్ వచ్చింది. చిలకానగర్‌లోని శ్రీనివాస హైట్స్ అపార్ట్మెంట్ దగ్గర రోడ్డు మీద 35 ఏళ్ల వ్యక్తి రక్తస్రావంతో మృతి చెందినట్లు సమాచారం వచ్చింది సమాచారం అందుకున్న వెంటనే పెట్రోల్ టీమ్ ఎస్‌హెచ్‌ఓ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడ 35 ఏళ్ల సుధీర్ అనే వ్యక్తి మృతి చెందినట్లు గుర్తించాము మృతుడు ఏఆర్ కానిస్టేబుల్ గా సిటీ సెక్యూరిటీ వింగ్ ( సి ఎస్ డబ్ల్యు )లో పనిచేస్తున్నాడు సుధీర్‌కు సంతోష్ కి 7-8 ఏళ్లుగా స్నేహితులు ఇద్దరూ తరచూ కలిసి మద్యం సేవించేవారు. మూడు రోజుల క్రితం సుధీర్ బావ ఇంట్లో గృహప్రవేశానికి సంతోష్‌ను ఆహ్వానించాడు. ఆహ్వానం సమయంలో ఫోన్ కాల్స్ లిఫ్ట్ చేయకపోవడం వల్ల ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చాయి తర్వాత మూడు రోజులుగా వాట్సాప్ చాటింగ్‌లో పరస్పరం తిట్టుకోవడం, ఛాలెంజ్‌లు విసురుకున్నారు "ఆదర్శ్ నగర్ గ్రౌండ్ దగ్గరికి రా చూద్దాం" అంటూ ఇద్దరూ అక్కడికి చేరుకున్నారు. అప్పటికే ఇద్దరూ మద్యం మత్తులో ఉన్నారు. మాట మాట పెరిగి ఘర్షణకు దారి తీసింది. ఆ సమయంలో సంతోష్ కీచైన్‌లో ఉన్న చిన్న చాకు తీసి సుధీర్‌ను విచక్షణారహితంగా పొడిచాడు తీవ్రంగా గాయపడిన సుధీర్ అక్కడి నుంచి పరిగెత్తుకుంటూ వచ్చి రోడ్డుపై రక్తస్రావంతో కుప్పకూలి మృతి చెందాడు. ఘటన సమయంలో సంతోష్‌తో పాటు తరుణ్ అనే వ్యక్తి కూడా అక్కడ ఉన్నాడుతరుణ్ సంతోష్‌ను టూ వీలర్‌పై తీసుకెళ్లి సహాయం చేసాడు హత్య తర్వాత ఇద్దరూ నాగారం ప్రాంతానికి పారిపోయే ప్రయత్నం చేశారు ఎస్‌ఓటీ, లా అండ్ ఆర్డర్ సీసీఎస్ కలిసి 6 ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టాం తెల్లవారుజామున 4 గంటలకు ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నాము నిందితుల వద్ద నుంచిహత్యకు ఉపయోగించిన చిన్న చాకు రక్తంతో తడిసిన బట్టలు సెల్‌ఫోన్లు టూ వీలర్ స్వాధీనం చేసుకున్నాము ప్రధాన నిందితుడు సంతోష్‌పై గతంలో మేడిపల్లిలో 307 కేసు కూడా ఉన్నట్టు గుర్తించాం సోషల్ మీడియాలో "స్ట్రీట్ ఫైటర్"గా తనను తాను చూపించుకునేవాడు సంతోష్ గతంలో ఆటో డ్రైవర్‌గా పని చేసి, ప్రస్తుతం రియల్ ఎస్టేట్ చేస్తున్నాన్నాడు వాట్సాప్ చాటింగ్‌లో ఫోన్ కాల్ లిఫ్ట్ చేయలేదనే విషయంపై గొడవ మొదలయింది ఘటన సమయంలో నిందితుడు మద్యం మత్తులో ఉన్నట్లు విచారణలో తెలింది డిసిపి సురేష్ కుమార్ వెల్లడించారు

# విద్యా శాఖ అధికారుల నిర్లక్ష్యం

**- కూకట్ పల్లి ఎం ఈ ఓ కార్యాలయం ముందు ధర్నా**
**- అనంతరం వినతి పత్రం అందజేత**
**- యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి బ్యాగారి వెంకటేష్**




**కూకట్ పల్లి, మార్చి 16 (ప్రజా జ్యోతి) :** న్యూ ఎరా హైస్కూల్ విద్యార్థులకు సెల్స్ సెంటర్ కాకుండా వేరే సెంటర్ లోపదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విదంగా చర్యలు తీసుకోవాలి. కూకట్ పల్లి మండలంలోని న్యూ ఎరా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అదే పాఠశాలలో 10వ తరగతి పరీక్షలు రాసేలా పరీక్ష కేంద్రం నిర్వహించడాన్ని యుఎస్ఎఫ్ఐ, టిపివైఎఫ్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కమిటీలు తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. న్యూ ఎరా పాఠశాల యజమాన్యం కూకట్ పల్లి విద్య శాఖ అధికారులు ఇద్దరు కలిసే ఇలా సెల్ఫ్ సెంటరు విద్యార్థులకు వచ్చేలా చేశారని టిపివైఎఫ్ ఆరోపిస్తుంది. విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ విద్యా సంస్థల దగ్గర లంచాలు తీసుకొని వారికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని మాకు అనుమానం ఉంది. ప్రైవేటు విద్యా సంస్థలు ర్యాంకుల శాతం పెంచుకోవడానికి వారి స్వార్థం కోసం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దని తెలియజేస్తున్నాం. ఈ న్యూ ఎరా పాఠశాల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని కోరుతున్నాము. జిల్లాలో ఎక్కడెక్కడ ఇలా సెల్ఫ్ సెంటర్లలో విద్యార్థులకు పరీక్ష కేంద్రం నిర్వహిస్తున్నారో పూర్తి విచారణ జరపాలని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ ని కోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపివైఎఫ్ నాయకులు సతీష్ విసికె పార్టీ అధికార ప్రతినిధి తెలంగాణ శ్యామ్ నాయకులు చిట్టి, ధర్మా బాయ్, రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

డిమాండ్స్ 1. వెంటనే న్యూ ఎరా పాఠశాల విద్యార్థులకు వేరే పరీక్ష కేంద్రంలో పరీక్షలు నిర్వహించాలి. 2. ప్రైవేట్ విద్యాసంస్థకు సెల్ఫ్ సెంటర్ వచ్చేలా సహకరించిన కూకట్ పల్లి విద్యాశాఖ అధికారులను సస్పెండ్ చేయాలి. 3. సెల్ఫ్ సెంటరు పరీక్ష కేంద్రం నిర్వహించే విధానాన్ని వెంటనే రద్దు చేయాలి.

4. వచ్చే సంవత్సరం న్యూ ఎరా (ఎస్ఎస్సి) పరీక్షా కేంద్రం రద్దు చేయాలి.

భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలి.

# కృషి హై స్కూల్ 17వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు

## - కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు




**కుత్బుల్లాపూర్ మార్చి 16 (ప్రజా జ్యోతి )** సురారం కాలనీ రామ్ లీల మైదానంలో కృషి హై స్కూల్ 17వ వార్షికోత్సవం కరస్పాండెంట్ శ్యామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా సుధీర్ సంద్ర, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి హాజరయ్యారు. కృషి హై స్కూల్ ,మరియు కృషి గ్రీన్ హిల్స్ బ్రాంచ్ పిల్లలు చిట్టి చిట్టి అడుగులతో డాన్స్ లు వేసి తల్లి తండ్రులను అలరించారు. నర్సరీ నుండి పదవతరగతి విద్యార్థులు చాలా చక్కగా భగవంతుని వేషధారణ లో డాన్స్ లు వేసి అందరిని ఆకట్టుకున్నారు. సుధీర్ సంద్ర మాట్లాడుతూ పిల్లలకు తల్లి తండ్రులు చదువు తో పాటు,ఆట పాటలతో డాన్స్ ప్రోగ్రాంలలో కూడా ముందుండాలని క్రమశిక్షణ తో పెంచాలని వారినీ సరైన పద్దతిలో చదివంచాలని అన్నారు. పాఠశాల కరస్పాండెంట్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ చాలా చిన్న పేదరికం మధ్య తరగతి కుటుంబం నుండి వచ్చాను అని దీనికి నిలువెత్తు నిదర్శనం తన తల్లి వనజ కుమారి అని వేరే పాఠశాలలో చదువు చెపుతూ అక్కడ వచ్చిన డబ్బులతో ఈ కృషి హై స్కూల్ లో చెప్పే ఉపాధ్యాయులకు సాలరీ లు ఇచ్చి నడిపామని అన్నారు. ఆ రోజు 200 మంది పిల్లలతో ఈ రోజు 1300 వందల మంది పిల్లలు చదువుతున్నారని సగర్వంగా చెప్పారు. మా కృషి లో చదివిన విద్యార్థులు ఇంటర్ స్టేట్ ఫస్ట్ సెకండ్ రావడం పాఠశాలకు గొప్ప వరం అని అన్నారు. కృషి లో చదివే విద్యార్థులకు ఎల్ కేజీ నుండి తొమ్మిదవ తరగతి వరకు ఫస్ట్ ర్యాంక్ సాధించిన వారికీ 5 వేల చొప్పున స్కాలర్షిప్ ఇవ్వడం జరిగింది అన్నారు. అదే విధంగా కృషి మూడో బ్రాంచ్ ఓపెన్ చేయడం చాలా సంతోషకరం అని సంగర్వంగా చెప్పారు . ఈ కార్యక్రమంలో ఇతర పాఠశాల ల కరస్పాండెంట్ లు,మరియు స్థానిక నాయకులు రవీందర్,రవి, శ్రీనివాస్,మరియు విద్యార్థుల తల్లి తండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఘన సన్మానం..

## - బీజేపీ ఆధ్వర్యంలో చీరలు, శాలువాలతో మహిళల గౌరవం



**కాప్రా, మార్చి 16 (ప్రజాజ్యోతి)** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 18వ డివిజన్ బీజేపీ పార్టీ కార్యాలయంలో మహిళలకు ఘన సన్మానం నిర్వహించారు. బీజేపీ సీనియర్ నాయకురాలు శశికళ మేడం, బీజేపీ మహిళా అధ్యక్షురాలు సబిత యాదవ్ అఖిలసాగర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సుమారు 100 మంది మహిళలు పాల్గొన్నారు. హాస్పిటల్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది అలాగే వివిధ కాలనీలకు చెందిన మహిళా సోదరీమణులు కార్యక్రమానికి హాజరయ్యారు. మహిళల సేవలను గుర్తించి వారికి చీరలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ మేడ్చల్ జిల్లా డీసీ మెంబర్, ఎంబీసీ చైర్మన్ ఉప్పల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, కురుమ లలితా, సాగర్, స్వాతి, శ్రీలత, లింగం కురుమ తదితర బీజేపీ మహిళా సీనియర్ నాయకులు పాల్గొన్నారు. మహిళల సామాజిక సేవలను గుర్తించి గౌరవించడం ఎంతో ఆనందంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు.

# ఎన్ఎఫ్‌సి ఆర్ఓబీ విస్తరణకు వెంటనే చర్యలు తీసుకోవాలి.

## -సిపిఎం నేత కోమటి రవి డిమాండ్

## మల్లాపూర్ ఎలిఫెంట్ చౌరస్తాలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన



**కాప్రా/ మల్లాపూర్, మార్చి 16 (ప్రజాజ్యోతి):** కాప్రా సర్కిల్ పరిధిలోని ఎన్ఎఫ్‌సి రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబీ)ను తక్షణమే విస్తరించి ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని సిపిఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కోమటి రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం కాప్రా సర్కిల్ కమిటీ మరియు కాలనీల సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం మల్లాపూర్ ఎలిఫెంట్ చౌరస్తాలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి సిపిఎం కాప్రా సర్కిల్ కమిటీ కార్యదర్శివర్గ సభ్యుడు పి. గణేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కోమటి రవి మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. ప్రజల సౌకర్యం, భద్రత దృష్ట్యా ఎన్ఎఫ్‌సి రైల్వే ఓవర్ బ్రిడ్జి విస్తరణకు వెంటనే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలైన ఎన్ఎఫ్‌సి, ఈసీఐఎల్, చర్లపల్లి పారిశ్రామిక వాడలోని మింట్, బిపిసిఎల్, ఐఓసీఎల్, ఎఫ్‌సీఐ గోదాం, బిఈఎల్ తదితర పరిశ్రమల్లో పనిచేస్తున్న వేలాది కార్మికులు ఈ మార్గాన్ని వినియోగిస్తున్నారని తెలిపారు. అలాగే చర్లపల్లి, నాచారం, మల్లాపూర్, మౌలాలి ప్రాంతాల కాలనీవాసులు, విద్యార్థులు కూడా ఇదే మార్గంపై ఆధారపడుతున్నారని పేర్కొన్నారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభమైన తర్వాత ఈ మార్గంలో వాహనాల రాకపోకలు గణనీయంగా పెరిగాయని చెప్పారు. అయితే బ్రిడ్జి ఇరుకుగా ఉండటంతో తరచూ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడి ఉద్యోగులు, విద్యార్థులు, సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. భారీ వాహనాల రాకపోకల కారణంగా ప్రమాదాల ముప్పు పెరిగిందని, ట్రాఫిక్ రద్దీ కారణంగా అంబులెన్స్ వంటి అత్యవసర వాహనాలు సకాలంలో వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కాలనీ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ఎన్ఎఫ్‌సి ఆర్ఓబీ విస్తరణ పనులను వెంటనే చేపట్టి ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే కాలనీవాసులు, కార్మికులు, విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకటచారి, సిహెచ్.వి. ప్రసాద్, బి.వి. సత్యనారాయణ, శివనారాయణ, శ్రీమన్నారాయణ, ఎం. శ్రీనివాస్ రావు, జెన్నీ, కొండల్ రెడ్డి, జి.వి. రావు, శరత్ బాబు, సఫియా, ఈసీఐఎల్ ఈడిహెచ్‌బిఎస్ కార్యదర్శి జగ్గారాజు, తిరుమలనాడ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు దేవిరెడ్డి, మింటు కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# శామీర్ పేట్ ఓఆర్ఆర్ పై ఘోర రోడ్డు ప్రమాదం

**భోజనం చేస్తుండగా ఆగి ఉన్న ఆడీ కారును ఢీకొట్టిన కంటైనర్**

**ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి**

**లారీ డ్రైవర్ మద్యం మత్తులో వాహనం నడిపినట్లుగా పోలీసుల నిర్ధారణ**

**మౌలాలి, షేక్ పేట్ ప్రాంతానికి చెందినవారీగా గుర్తించిన పోలీసులు**



**శామీర్ పేట్, మార్చి 16,(ప్రజాజ్యోతి)** శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని శామీర్ పేట్ ఔటర్ రింగ్ రోడ్‌పై ఆగి ఉన్న ఆడీ కారును కంటైనర్ డీకొట్టి ఇద్దరు వ్యక్తులు చనిపోయిన సంఘటన శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సోమవారం శామీర్ పేట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం....మౌలాలికి చెందిన మహమ్మద్ యూసఫ్ ఖాన్ (51), షేక్ పేట్ ప్రాంతానికి చెందిన మహమ్మద్ హుస్సేన్ (48)లు టీఎస్ 09ఈడి 3303 నంబర్ గల ఆడీ కారులో ఈసీఐఎల్ నుండి తూప్రాన్ వైపు ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రయాణం చేస్తున్నారు. మార్గమధ్యంలో భోజనం చేసేందుకు ఆడి కారును ఆపారు. అయితే అదే సమయంలో మహారాష్ట్రకు చెందిన ఎం. హెచ్ 12 పిక్యూ 2337 నంబర్ గల భారీ కంటైనర్ వేగంగా వచ్చి ఆడీ కారును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు ఘటన స్థలంలోనే అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న శామీర్ పేట్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి, పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాలను గాంధీ ఆసుపత్రికి తరలించామని తెలిపారు. లారీ డ్రైవర్ కు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్ష లు నిర్వహించామని, డ్రైవర్ మద్యం సేవించిన స్థితిలో వాహనం నడిపినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటన పై సెక్షన్ 105 బీఎన్ఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శామీర్ పేట్ పోలీసులు తెలిపారు.



# నిబంధనలు పాటించినప్పుడే ప్రమాదాలు తగ్గుతాయి

## - మెడిసిటీలో భద్రతా అవగాహన కార్యక్రమం





**మేడ్చల్, మార్చ్ 16 (ప్రజాజ్యోతి):** ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధి ఘనపూర్లోని మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ విభాగం రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సైబరాబాద్ ట్రాఫిక్ విభాగానికి చెందిన జిడిమెట్ల ట్రాఫిక్ ఏసిపి కాడారు వెంకటరెడ్డితో పాటూ మేడ్చల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ ఈ కార్యక్రమంలో పాల్గొని రోడ్డులో సురక్షితంగా ఎలా మెలగాలి అన్న అంశంపై వివరించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ప్రిన్సిపల్ డా. దేవేంద్ర సింగ్ నేగ మాట్లాడుతూ.. విద్యార్థులు, సిబ్బంది ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. రహదారి నియమాలను పాటించిన నాడే ప్రమాదాలు దూరమవుతాయని సూచించారు. జీడిమెట్ల ట్రాఫిక్ ఏసిపి వెంకట రెడ్డి మాట్లాడుతూ.. హెల్మెంట్ ధరించడం , సీట్ బెల్ట్ ధరించడం , సిగ్నల్ రూల్స్ పాటించడం , సెల్ ఫోన్ డ్రైవింగ్ లో ఉన్న ప్రమాదాలు , చిన్నపిల్లలు రోడ్ దాటేప్పుడు తీసుకోవలసిన జాగర్తలు వివరించారు. ఇందుకు సంబంధించిన సమాచారాన్ని లఘు చిత్రాలు ప్రదర్శించడం ద్వారా ప్రమాదాలు జరిగే తీరును కన్నులకు కట్టినట్లు సోదాహరణంగా వివరించారు. ముఖ్యంగా అతి వేగంగా వాహనం నడిపితే ఎదురయ్యే ప్రమాదాలు , రాంగ్ రూట్ డ్రైవింగ్ వచ్చే అనర్ధాలను ఈ చిత్రాలలో వెంకటరెడ్డి చూపించారు. జీవితం చాలా విలువైనదని ఒకసారి కోల్పోతే తిరిగి రానిదని మేడ్చల్ ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ మధుసూదన్ అన్నారు. మన మీద మన కుటుంబ సభ్యులు ఎన్నో ఆశలు పెట్టు కుంటారని ఒక చిన్న అజాగర్త ఎంతో విలువైన ప్రాణాలు హరిస్తుంది కాబట్టి రోడ్ పైకి వచ్చిన దగ్గరనుంచి ఇంటికి వెళ్ళేదాకా ఎంతో జాగర్తగా ఉండాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మిమ్స్ కు చెందిన అధ్యాపకులు, వైద్యులు, వైద్య విద్యార్థి విద్యార్థినులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధరల పెరుగుదలపై సీపీఐ ధర్నా



**చేవెళ్ల మార్చి 16(ప్రజా జ్యోతి):** గ్యాస్, పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించి గ్యాస్ కొరతను నివారించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం చేవెళ్ల బస్టాండ్ వద్ద ధర్నా నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిర్వహించిన ధర్నాలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె. రామస్వామి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యుడు ఎం. ప్రభు లింగం పాల్గొని వారు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను అరికట్టడంతో పాటు గ్యాస్ కొరతను నివారించాలని కోరారు. ప్రపంచ శాంతిని కాపాడేందుకు యుద్ధోన్మాదాన్ని అరికట్టాలని అన్నారు. కార్యక్రమంలో ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మగ్బుల్, మహిళా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వద్ల మంజుల, సీపీఐ నాయకులు పెంటయ్య, మహిళా సంఘం నాయకురాలు జయమ్మ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ సమావేశాలు ప్రారంభం

## అమరవీరుల స్థూపానికి బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీల నివాళులు
## సహచర ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ మార్చ్ 16 ప్రజాజ్యోతి** బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా గన్ పార్క్‌లోని అమరవీరుల స్థూపానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఆరు గ్యారంటీ లకు చట్టబద్ధత కల్పించాలని, బడ్జెట్‌లో నిధులు కేటాయించా లని డిమాండ్ చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించిన బీఆర్ఎస్ నాయకులు. "రైతులకు వెన్నుపోటు రాహుల్‌కు ?1000 కోట్లు".."రాహుల్ బంధు కాదు, రైతుబంధు కావాలి".. "పెన్షన్లు పెంచే మాట మరిచారు, పేదవాళ్ల నడ్డి విరిచారు".. "మహాలక్ష్మి పథకం మాట మరిచారు, మహిళలను నట్టేట ముంచారు" అంటూ నిరసన వ్యక్తం చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.

# దేవస్థానం భూములకు రక్షణ బోర్డులు



**చేవెళ్ల మార్చి 16(ప్రజా జ్యోతి):** చేవెళ్ల శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన మల్కాపూర్ గ్రామంలోని భూముల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. హైకోర్టు తీర్పు (డబ్ల్యూపీ నం.9786/2007, తేదీ 23-12-2025) మరియు దేవాదాయ శాఖ ఉప కమిషనర్ హైదరాబాద్ ఉత్తర్వుల మేరకు ఈ చర్యలు చేపట్టారు. సర్వే నంబర్లు 10, 29, 31, 33, 127, 140, 141, 230 నుంచి 238 వరకు, 273 నుంచి 275 వరకు మరియు 366లో మొత్తం 77 )ఎకరాలు 30 గుంటల దేవస్థానం భూమిని అధికారులు పరిశీలించారు. రంగారెడ్డి జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ఎ. చంద్రశేఖర్ పర్యవేక్షణలో దేవాలయ ఈఓ నరేందర్ ఆధ్వర్యంలో స్థలాన్ని పరిశీలించి బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పరిశీలకుడు మోహన్ రెడ్డి, వివిధ దేవాలయాల ఈఓలు, ధర్మకర్తలు, పూజారులు వామనాచార్యులు, అనంతాచార్యులు, శ్రీపాదు, చేవెళ్ల సీఐ శ్రీధర్ భూపాల్, స్థానిక ఎస్ఐ, పోలీసు సిబ్బంది, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. దేవస్థానం భూములకు ఏర్పాటు చేసిన బోర్డులను ఎవరైనా తొలగించినా లేదా దెబ్బతీసే ప్రయత్నం చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్
## కామినేని ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం



**యాచారం, మార్చి 16 (ప్రజాజ్యోతి):** గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజల అనారోగ్యం దృష్ట్యా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్ చెప్పారు. తాడిపర్తిలో ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సర్పంచ్ ప్రారంభించారు. బీపీ, షుగర్, మోకాళ్ల నొప్పులు, దగ్గు, నడుము నొప్పులు, కళ్ళ సమస్యలు ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న దాదాపు 100 మందికి పైగా ఉచిత వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్నారు. పరీక్షలు నిర్వహించుకున్న వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. శిబిరంలో పాల్గొన్న ప్రజలకు వివిధ వైద్య విభాగాల నిపుణులచే ఆరోగ్య సంబంధిత సలహాలు, సూచనలు అందజేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి నిర్వాహకులు ముందుకు రావడం హర్షనీయమన్నారు. ఉచిత వైద్య శిబిరాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య సేవ శిబిరాలను ఆసుపత్రి నిర్వాహకులు మరింత విస్తృతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆసుపత్రి నిర్వాహకులు, వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలపై జోనల్ కమిషనర్‌తో మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి భేటీ



**అల్వాల్ మార్చ్16 (ప్రజా జ్యోతి)** అల్వాల్ పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న పలు ముఖ్య సమస్యలపై మాజీ కార్పొరేటర్ శ్రీమతి శాంతి శ్రీనివాస్ రెడ్డి గారు జోనల్ కమిషనర్ సంచిత్ గారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాలనీల్లో పెరుగుతున్న దోమల సమస్యపై ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. దోమల నియంత్రణ కోసం ఫాగింగ్ కార్యక్రమాలు, పారిశుద్ధ్య చర్యలు చేపట్టడంతో పాటు నిల్వ నీటిని తొలగించే చర్యలు తక్షణమే చేపట్టాలని కోరారు. అలాగే చీకటి ప్రాంతాల్లో ప్రజల భద్రత దృష్ట్యా కొత్త వీధి దీపాలు, వాటికి అవసరమైన పోల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. భీంరావ్ నగర్ మరియు వాసవి నగర్ పార్కుల్లో ప్రభుత్వ ఆస్తులను రక్షించడంతో పాటు పార్కుల సంరక్షణ మెరుగుపడేందుకు చైన్ లింక్ మెష్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఇంకా కాలనీల్లో అంతర్గత రహదారుల నిర్మాణం, స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ విషయాలపై జోన్ కమిషనర్ సంచిత్ గారు సానుకూలంగా స్పందించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# నాగోల్ ఆర్టిఏ కార్యాలయం ఉప్పల్ ఎక్స్ రోడ్ వద్ద ప్రజా మరుగుదొడ్లను పరిశీలించిన ఎం ఎం సి కమిషనర్

## - 99 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తనిఖీలు





**ఉప్పల్ మార్చ్ 16 ప్రజా జ్యోతి** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వినయ్ కృష్ణ రెడ్డి నాగోల్ ఆర్టిఏ కార్యాలయం ఉప్పల్ ఎక్స్ రోడ్ సమీపంలోని ప్రజా మరుగు దొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ అక్కడ పనిచేస్తున్న సఫాయి కర్మచారి తో మాట్లాడి మరుగుదొడ్ల నిర్వహణ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు సఫాయి కర్మచారి గత 14 సంవత్సరాలుగా ఈ సదుపాయాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా మరుగుదొడ్లను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచేందుకు ఫినైల్, డిస్ఇన్ఫెక్టెంట్లు, బ్లీచింగ్ పౌడర్, టాయిలెట్ క్లీనర్లు, బ్రష్‌లు వంటి అవసరమైన శుభ్రత సామగ్రిని నిరంతరం ఉపయోగిస్తూ ప్రతిరోజూ శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ గారు సంబంధిత సిబ్బందికి సూచించారు. ప్రజలు సౌకర్యవంతంగా ఉపయోగించుకునే విధంగా మరుగుదొడ్లలో శుభ్రత, నీటి అందుబాటు నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ మరుగుదొడ్ల సముదాయంలో మొత్తం 6 యూనిట్లు ఉండగా, అందులో 3 మహిళలకు మరియు 3 పురుషులకు కేటాయించబడ్డాయి. నీటి సరఫరా బోర్‌వెల్ ద్వారా అందుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగోల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సందీప్, డీఈఈ ఇతర పారిశుధ్య సిబ్బంది కమిషనర్ తో కలిసి పాల్గొన్నారు.

# మాజీ కార్పొరేటర్ కుటుంబాన్ని పరామర్శించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్‌పల్లి, మార్చి 16 (ప్రజా జ్యోతి):** బీజేపీ నాయకులు కొంతం నరేష్ తండ్రి, మోండా డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక మామ కొంతం నర్సింగరావు ఇటీవల మృతి చెందారు. సోమవారం నిర్వహించిన వారి దశదిన కర్మ కార్యక్రమానికి అసెంబ్లీ సమావేశాల కారణంగా హాజరు కాలేకపోయిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సాయంత్రం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా నర్సింగరావు మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్ యాదవ్, అరవింద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కృషి హై స్కూల్ 17వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు

## - కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు




**కుత్బుల్లాపూర్ మార్చి 16 (ప్రజా జ్యోతి )** సురారం కాలనీ రామ్ లీల మైదానంలో కృషి హై స్కూల్ 17వ వార్షికోత్సవం కరస్పాండెంట్ శ్యామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా సుధీర్ సంద్ర, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి హాజరయ్యారు. కృషి హై స్కూల్ ,మరియు కృషి గ్రీన్ హిల్స్ బ్రాంచ్ పిల్లలు చిట్టి చిట్టి అడుగులతో డాన్స్ లు వేసి తల్లి తండ్రులను అలరించారు. నర్సరీ నుండి పదవతరగతి విద్యార్థులు చాలా చక్కగా భగవంతుని వేషధారణ లో డాన్స్ లు వేసి అందరిని ఆకట్టుకున్నారు. సుధీర్ సంద్ర మాట్లాడుతూ పిల్లలకు తల్లి తండ్రులు చదువు తో పాటు,ఆట పాటలతో డాన్స్ ప్రోగ్రాంలలో కూడా ముందుండాలని క్రమశిక్షణ తో పెంచాలని వారినీ సరైన పద్ధతిలో చదివంచాలని అన్నారు. పాఠశాల కరస్పాండెంట్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ చాలా చిన్న పేదరికం మధ్య తరగతి కుటుంబం నుండి వచ్చాను అని దీనికి నిలువెత్తు నిదర్శనం తన తల్లి వనజ కుమారి అని వేరే పాఠశాలలో చదువు చెపుతూ అక్కడ వచ్చిన డబ్బులతో ఈ కృషి హై స్కూల్ లో చెప్పే ఉపాధ్యాయులకు సాలరీ లు ఇచ్చి నడిపామని అన్నారు. ఆ రోజు 200 మంది పిల్లలతో ఈ రోజు 1300 వందల మంది పిల్లలు చదువుతున్నారని సగర్వంగా చెప్పారు. మా కృషి లో చదివిన విద్యార్థులు ఇంటర్ స్టేట్ ఫస్ట్ సెకండ్ రావడం పాఠశాలకు గొప్ప వరం అని అన్నారు. కృషి లో చదివే విద్యార్థులకు ఎల్ కేజీ నుండి తొమ్మిదవ తరగతి వరకు ఫస్ట్ ర్యాంక్ సాధించిన వారికీ 5 వేల చొప్పున స్కాలర్షిప్ ఇవ్వడం జరిగింది అన్నారు. అదే విధంగా కృషి మూడో బ్రాంచ్ ఓపెన్ చేయడం చాలా సంతోషకరం అని సంగర్వంగా చెప్పారు .ఈ కార్యక్రమంలో ఇతర పాఠశాల ల కరస్పాండెంట్ లు,మరియు స్థానిక నాయకులు రవీందర్,రవి, శ్రీనివాస్,మరియు విద్యార్థుల తల్లి తండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వేసవి కాలంలో నీటి ఎద్దడి నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలి

## - అధికారులకు సూచించిన మున్సిపల్ చైర్మన్ జాం రవి

## - మూడుచింతలపల్లిలో మొదటిసారిగా కౌన్సిల్ సమావేశం



**శామీర్ పేట్, మార్చి 16,(ప్రజాజ్యోతి)** వేసవి కాలంలో నీటి ఎద్దడి నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని మూడుచింతలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ జామ్ రవి అధికారులకు సూచించారు. సోమవారం జామ్ రవి అధ్యక్షతనగా మూడుచింతలపల్లి మున్సిపాలిటీ మొదటి కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వేసవి ప్రారంభమైన దృష్ట్యా నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్న మున్సిపల్ వార్డులను ముందస్తుగా గుర్తించి ప్రణాళిక బద్దంగా మిషన్ భగీరథ నీరు క్రమం తప్పకుండా సరఫరా అయ్యేలా చూడాలని అన్నారు. గతంలో నీటి ఎద్దడిని ఎదుర్కొన్న ప్రాంతాలలో సమస్య పునరావృతం కాకుండా చూడాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. మిషన్ భగీరథ ఏఇ, డిఇ లు క్షేత్ర స్థాయిలో వార్డులలో తిరిగి త్రాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సరిచేయాలని అన్నారు. బోర్ల మరమ్మత్తులు, ఫ్లషింగ్ చేయించాలని తెలిపారు. మున్సిపాలిటీలో ఎక్కడైనా మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా చేయడంలో ఇబ్బందులు ఎదురైతే స్థానికంగా నీటి సరఫరా చేసేందుకు ప్రత్యామ్నాయ కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని, స్థానికంగా ఉన్న నీటి వనరులు, బోరు బావులను గుర్తించాలని తెలిపారు. అలాగే డ్రైనేజి, వీధి దీపాలు, పారిశుద్ధంతో పాటు ఇతర అంశాల పై వార్డు కౌన్సిలర్ లతో చర్చించారు. ఏదైనా సమస్య అయితే అధికారులు సకాలంలో స్పందించి వాటిని త్వరగా పరిష్కరించేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మోర్సుబాయ్ శశిరేఖ, మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్, కౌన్సిలర్లు ర్యాకల నీరజ్ గౌడ్,మూడవత్ నవీన్ నాయక్, ముద్దం పాపిరెడ్డి, వంగ ప్రియాంక రెడ్డి, చిన్నలచ్చ సరిత గౌడ్, గిరిపల్లి రమేష్, గిరిపల్లి జ్యోతి, మెరుపాటి గోవర్ధన్ రెడ్డి, పెద్దిరెడ్డి శ్రీలత, దోసకాయల లత, రాజీగళ్ల లత, పులి ప్రభాకర్, ఆది అజయ్ కుమార్, కొంపల్లి మాధవి, మ్యాడబోయిన మౌనిక, కొల్లాస్ రాజు, చందుపట్ల విష్ణువర్ధన్ రెడ్డి, జంగారెడ్డి, గొంది శ్రావణి, బొమ్మలపల్లి మల్లేష్,గుండ్లపల్లి మహేశ్వరి, ఎర్రి స్వప్న, ఆర్వో హర్షద్, మేనేజర్ ఉషా, ఆర్ఐ లు రాజేశ్వర్ రెడ్డి, గౌతమి, డీఈ స్ఫూర్తి, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, శానిటైజర్ ఇన్స్పెక్టర్ మోహన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆటోల దోపిడీ.. రోడ్లపైనే చెత్త...నెలకు రూ.150 డిమాండ్

## - నిరసనగా ప్రధాన కూడళ్లలో చెత్తవేత



**కూకట్ పల్లి, మార్చి 16 (ప్రజా జ్యోతి) :** పారిశుధ్యం పేరుతో స్వచ్ఛ ఆటో డ్రైవర్లు అందినకాడికి దండుకుంటున్నారు. నిర్ణీత రుసుము రూ.100 కు బదులుగా ఏకంగా రూ.150 ఇవ్వాలని హుకుం జారీ చేస్తుండటంతో ఎల్లమ్మబండ ప్రాంత వాసులు భగ్గుమంటున్నారు. "గతంలో చెల్లించిన వంద రూపాయల కంటే ఒక్క రూపాయి కూడా అదనంగా ఇచ్చే ప్రసక్తే లేదు" అని తేల్చి చెబుతున్నారు. ఆటో నిర్వాహకుల తీరును తీవ్రంగా పరిగణించిన స్థానికులు, ఏకంగా రోడ్లపైకి వచ్చి ప్రధాన కూడళ్లలో చెత్తను పారబోస్తూ తమ నిరసనను గట్టిగా తెలియజేస్తున్నారు. కూకట్‌పల్లి పరిధిలోని ఆల్విన్ కాలనీ జీహెచ్ఎంసీ సర్కిల్ కింద ఉన్న ఎల్లమ్మబండ, పరిసర కాలనీల్లో చెత్త సేకరణ అస్తవ్యస్తంగా మారింది. ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరించేందుకు డ్రైవర్లు ఏకపక్షంగా రేట్లు పెంచేశారు. యాభై రూపాయలు అదనంగా డిమాండ్ చేస్తూ జనం జేబులకు చిల్లులు పెడుతున్నారు. అడిగినంత ఇచ్చుకోలేని ప్రజలు చెత్తను ఎక్కడ వేయాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. ఈ దోపిడీతో విసిగిపోయిన ప్రజలు ఇళ్లలోని చెత్తను వీధుల్లోనే వేస్తుండటంతో స్థానికంగా దుర్గంధం వెదజల్లుతోంది. నెలనెలా వంద రూపాయలు ఇచ్చేందుకు ప్రజలు అంగీకారంతో ఉన్నా, ఆటో డ్రైవర్లు మాత్రం తమ పంతం నెగ్గించుకునేందుకు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. డ్రైవర్ల ఆగడాలపై జీహెచ్ఎంసీ ఉప సంయుక్త కార్యదర్శికి, ఆల్విన్ కాలనీ సర్కిల్ అధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినా అధికారుల్లో చలనం లేదు. వెంటనే ప్రభుత్వం, ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని అక్రమ వసూళ్లకు కళ్లెం వేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో ఉన్న విధంగానే వంద రూపాయలకే పారిశుధ్య పనులు జరిగేలా చూడాలని పట్టుబడుతున్నారు. అధికారులు మొద్దునిద్ర వీడకపోతే ఆందోళన మరింత ఉధృతం చేసేందుకు కాలనీవాసులు సిద్ధమవుతున్నారు.

# శాసనసభాపక్ష సమావేశంలో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్

**బోయిన్ పల్లి, మార్చి 16. (ప్రజా జ్యోతి):** అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేయడానికి సోమవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధ్యక్షతన శాసనమండలి కాన్ఫరెన్స్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ శాసనసభాపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలు, అసెంబ్లీలో చేపట్టాల్సిన వ్యూహాలు, ప్రజా సమస్యలపై చర్చిస్తూ సభ్యులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించాలన్న లక్ష్యంతో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.



# జగద్గిరిగుట్ట డంపింగ్ యార్డ్ వద్ద ఇందిరమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేయాలి: గూడ ఐలయ్య గౌడ్




**కుత్బుల్లాపూర్ మార్చ్ 16(ప్రజా జ్యోతి )** జగద్గిరిగుట్ట చెత్త డంపింగ్ యాడు వద్ద ఇందిరమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేయాలి ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్రప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ విజ్ఞప్తి జగదీర్ గుట్ట చెత్త డంపింగ్ రాంకీ సంస్థ ప్రతిరోజు చిత్త సేకరణ రిక్షా కార్మికులు చెత్త సేకరణ కార్మికులు ఉదయమే ఐదు గంటలకు వాడవాడ తిరిగి చెత్త తీసుకొని వచ్చి డంపింగ్ యార్డులో ప్రాసెసింగ్ వేయుటకు మధ్యాహ్నం రెండు గంటలు పడుతుందని నిరుపేదలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఆకలితో అల్మటిస్తున్నారని వీరికి డంపింగ్ యార్డ్ వద్ద తెలంగాణ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఏర్పాటుచేసిన ఐదు రూపాయల భోజనం ఇందిరమ్మ కాంటీన్ ఏర్పాటు చేయాలని చింతల్ సర్కిల్ మేనేజర్ నర్సింగరావు ప్రజావాణిలో వినతిపత్రం ఇచ్చారు పేదల కడుపు నింపే ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అని ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓ బి సి రాష్ట్రీయ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ వినతి పత్రం ఇచ్చారు వీరితోపాటు రాష్ట్ర కార్మిక నాయకుడు టీ రవి శంకర్ పాల్గొన్నారు

# హత్య కేసులో నిందితుడి అరెస్ట్

## - మీడియాతో వివరాలు వెల్లడించిన ఏసిపి శంకర్ రెడ్డి




**మేడ్చల్, మార్చి 16 (ప్రజాజ్యోతి):** వివాహేతర సంబంధం, ఆపై మరొకరితో సాన్నిహిత్యం ఓ మహిళ హత్యకు దారి తీసింది. తాజాగా ఆదివారం మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసిన హత్య కేసును పోలీసులు 24 గంటల్లో చేదించారు. కేసు వివరాలను మేడ్చల్ ఏసిపి శంకర్ రెడ్డి సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. హత్యకు గురైన మహిళ సుజాత 35 సంగారెడ్డి జిల్లా, కొల్లూరు ఇందిరానగర్కు చెందినదని తెలిపారు. బాన్సువాడకు చెందిన కృష్ణతో హత్య సంఘటనకు పది రోజుల ముందు మేడ్చల్ కు వచ్చి సహజీవనం చేస్తూ ఇద్దరు కులి పనికి వెళ్లేవారని చెప్పారు. సుజాత మరో వ్యక్తితో సాన్నిహిత్యంగా ఉండటాన్ని గమనించిన కృష్ణ అసూయతో తట్టుకోలేక రూములోని కత్తిపీటతో గత శుక్రవారం రాత్రి గొంతు కోసి హత్య చేశాడని ఏసీపి శంకర్ రెడ్డి వెల్లడించారు. నిందితుడు కృష్ణను కామారెడ్డిలో మంగళవారం మధ్యాహ్నం అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. నిందితుడి వద్ద నుండి ఒక సెల్ ఫోన్, నేరానికి ఉపయోగించిన కత్తిపీటను స్వాధీనం చేసుకుంన్నామన్నారు. నిందితుడు కృష్ణను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించమని చెప్పారు. ఈ కేసును 24 గంటల్లో చేదించేందుకు మేడ్చల్ సిఐ సత్యనారాయణ, డిఐ కిరణ్, సబ్ ఇన్స్పెక్టర్లు మన్మధ్, శ్రీనివాస్, యతీష్, సురేష్ కానిస్టేబుళ్లు ప్రదీప్ రెడ్డి, హిమేష్, శ్యామ్ చౌహన్, హరికృష్ణ కృషి చేశారని, వీరికి రివార్డులు ప్రకటిస్తామని ఏసిపి శంకర్ రెడ్డి వెల్లడించారు.

# మత సామరస్యానికి నిదర్శనం.. ఇఫ్తార్ విందు

## - చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల, మార్చి 16 (ప్రజా జ్యోతి):** మత సామరస్యానికి ప్రతీకగా చేవెళ్లలో ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని అట్లాస్ ఫంక్షన్ హాల్‌లో ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొన్నారు. ముస్లిం మైనార్టీ సోదరులతో కలిసి ఇఫ్తార్ ప్రార్థనల్లో పాల్గొని వారికి రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రంజాన్ పర్వదినం మత సామరస్యానికి, సోదర భావానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాము గౌడ్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ మధుసూదన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంగలి యాదగిరి, యాదిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శివప్రసాద్, మాజీ ఎంపిటిసి రవీందర్ రెడ్డి, నరేందర్ గౌడ్, మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా, మైనార్టీ నాయకులు చాన్ పాషా, రఫిక్, లియాకత్, ఖదీర్, అబ్దుల్ గని, ఖాజా పాషా, యూనుస్, అజీమ్, చోటు భాయ్, రెహ్మాన్, చాన్, ముస్లిం మత పెద్దలు, మజీదు అధ్యక్షులు, మండల కమిటీ నాయకులు పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ సిబ్బందికి సన్మానం



**చేవెళ్ల మార్చి 16(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల పరిధిలోని చెన్వెల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బందిని సోమవారం సన్మానించారు. గుండన్నగారి ప్రభాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ పట్లన్న గారి దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సిబ్బందికి శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి సిబ్బంది చేస్తున్న సేవలు అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి ఎన్. దేవదాస్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా పంపిణీ చేసిన: కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, మార్చ్ 16 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్... బాపునగర్ తారానగర్ లలో రంజాన్ ఈద్ కీ తోఫా కార్యక్రమాలలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ వినయ్ రెడ్డి తో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని రంజాన్ కానుకలను పంపిణీ చేశారు. పేద ముస్లిం కుటుంబాలు పండుగను సంతోషంగా జరుపుకోవాలనే లక్ష్యంతో ఈ తోఫా అందజేస్తున్నామని తెలుపుతూ అందరికీ ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మోహమ్మద్ జహంగీర్, మొహమ్మద్ గఫుర్,సయ్యద్ మీర్ అలీ, మొహమ్మద్ ముక్రమ్,మొహమ్మద్ అజీమ్, అహ్మద్, అస్లాం,అజర్,రిజ్వాన్, అమీర్,అల్తాఫ్, మన్సూర్, బాబా భాయ్, అజామ్, ఫుజెల్, అజామ్, జావీద్,నవాజ్, తన్వీర్, రెహానా,వహీదా మరియు స్థానిక ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ఫతేనగర్ భగత్ సింగ్ పార్క్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

### - సమాజ అభివృద్ధిలో మహిళలు కీలకపాత్ర పోషిస్తారు
### - కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**బాలానగర్, మార్చి 16 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ భగత్ సింగ్ పార్క్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ నిర్వహించగా, ముఖ్య అతిథిగా కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. ఈ వేడుకలకు 800కి పైగా మహిళలు పెద్ద సంఖ్యలో హాజరైనా ప్రతి మహిళకు మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ సొంత నిధులతో చీరలను బహుకరించారు. మహిళలు ఉత్సాహభరితంగా పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ మహిళలు కుటుంబం, సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. సమాజ పురోగతిలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని, కుటుంబాన్ని సమర్థంగా నడిపిస్తూ సమాజానికి మార్గదర్శకులుగా నిలుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. . అదేవిధంగా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను తీసుకువచ్చి మహిళలను ప్రోత్సహిస్తోందని చెప్పారు. కార్యక్రమ నిర్వాహకుడు పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ ఫతేనగర్ ప్రాంతంలోని మహిళల అభివృద్ధి కోసం తాను ఎప్పుడూ కృషి చేస్తానని తెలిపారు. మహిళలు సమాజంలో గొప్ప స్థానం సంపాదించాలి, వారికి అవసరమైన అవకాశాలు కల్పించేందుకు నాయకులు ముందుకు రావాలని ఆయన అన్నారు. మహిళల శక్తి సమాజాన్ని ముందుకు నడిపించే గొప్ప శక్తి అని, మహిళలు శక్తివంతంగా ఎదిగితే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళల కోసం ప్రత్యేకంగా వినోదాత్మక ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని ఆనందంగా జరుపుకున్నారు. కార్యక్రమం అంతటా మహిళల ఉత్సాహం, ఐక్యత ప్రత్యేకంగా కనిపించింది. చివరిగా మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఫతేనగర్ ప్రాంతంలో ఈ వేడుకలు మహిళలకు ప్రేరణగా నిలిచాయని నిర్వాహకులు తెలిపారు.

# జిహెచ్ఎంసీ కమిషనర్‌ను కలిసిన మాజీ కార్పొరేటర్ పెండింగ్ సమస్యలు, అభివృద్ధి పనులపై వినతి

**అల్వాల్ మార్చ్ 16 (ప్రజా జ్యోతి)** మచ్చబొల్లారం: డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులు, మౌలిక వసతుల సమస్యల పరిష్కారంపై మాజీ కార్పొరేటర్ రాజ్ జేతేందర్ నాథ్ జిహెచ్ఎంసీ కమిషనర్ ఆర్. వి. కర్ణన్ ఐఏఎస్‌ను సోమవారం కలిశారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్‌తో కలిసి కమిషనర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో డివిజన్‌కు సంబంధించిన పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా డివిజన్ 190, 191 పరిధిలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఫైళ్లు, కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, అలాగే మరికొన్ని అత్యవసర మౌలిక వసతుల సమస్యలపై వివరంగా చర్చించారు. ముఖ్యంగా రహదారుల అభివృద్ధి, డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుదల, వీధి దీపాల ఏర్పాటు, పారిశుద్ధ్యానికి సంబంధించిన అంశాలు తదితర సమస్యలపై కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు అవసరమైన పరిపాలనా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆర్. వి. కర్ణన్ సమస్యలను ఓపికగా విని, సంబంధిత అధికారులతో చర్చించి పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. డివిజన్ ప్రజల సమస్యలను



పరిష్కరించేందుకు అధికారులు సహకరిస్తుండటం ఆనందదాయకమని, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్న కమిషనర్‌కు రాజ్ జేతేందర్ నాథ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశం ద్వారా డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉపాధి హామీ చట్ట పరిరక్షణకు సన్నద్ధం కావాలి

**తెలంగాణ వ్యకాసం జిల్లా అధ్యక్షులు అంజయ్య**
**ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రప్రభుత్వం**
**6 వారాలుగా పనిచేసిన కూలికి డబ్బులు రాని వైనం చట్టాన్ని**
**నేరుగా తొలగించకుండా పొమ్మనలేక పొగ**
**రోజు రూ. 100లు దాటని పరిస్థితి, నెలలైనా రాని దుస్థితి**

**యాచారం మార్చి 16 (ప్రజాజ్యోతి):** ఉపాధి హామీ చట్ట పరిరక్షణ కోసం కూలీలంతా సన్నద్ధం కావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య పిలుపునిచ్చారు. చౌదర్పల్లిలో ఉపాధి హామీ కూలీల నిర్వహిస్తున్న పనుల్ని సందర్శించి వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. కూలీలు ఆరు వారాలుగా పనులు నిర్వహిస్తున్నప్పటికీ కూలి డబ్బులు చెల్లించకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదని వ్యకాసం దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని చట్టంలో తీసుకొచ్చిన మార్పులే ఇందుకు నిదర్శనం అని చెప్పారు. కూలీలకు



క్రమం తప్పకుండా పే స్లిప్పులు ఇవ్వడం లేదని, సమ్మర్ అలవెన్సులు ఇవ్వడం లేదని చెప్పారు. కూలీలకు రోజు రూ. 100 లు దాటడం లేదని అవి కూడా నెలలు గడిచిన రాని దుస్థితి నెలకొందని చెప్పారు. పైపెచ్చు కూలీల సంఖ్య గణనీయంగా తగ్గిందని చెప్పారు. ఉపాధి హామీ చట్టాన్ని నేరుగా తొలగించకుండా పొమ్మనలేక పొగ పెట్టే తీరుగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. వీటన్నిటి పరిణామాల దృష్ట్యా ఉపాధి హామీ చట్ట పరిరక్షణ కోసం కూలీలంతా సంఘటితమై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# మచ్చ బొల్లారంలో పండుగ సంతోషం పంచిన నాయకులు



**అల్వాల్ మార్చ్16 (ప్రజా జ్యోతి)** మచ్చ బొల్లారం పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని అల్వాల్ జీహెచ్ఎంసీ సర్కిల్ పరిధిలోని 191వ డివిజన్ మచ్చ బొల్లారం ప్రాంతంలో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫ్ఫాలను పంపిణీ చేశారు. పండుగను పురస్కరించుకుని సుమారు 250 కుటుంబాలకు అవసరమైన పండుగ సరుకులను అందజేసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని అల్వాల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొబ్బిలి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీశైలం యాదవ్, బబిత, శ్రీనివాస్ గౌడ్, వీనస్ మేరీ, సూర్య కిరణ్ పాల్గొన్నారు. అలాగే నూర్ మసీదుకు చెందిన సర్దార్ సాబ్ ఫరీద్, ఆరిఫ్, గౌస్ తదితరులు హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ తోఫ్ఫాలను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రంజాన్ మాసంలో పేద మరియు అవసరమైన కుటుంబాలు కూడా పండుగను ఆనందంగా జరుపుకునేలా సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మరియు మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్లకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానికులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీసీ రోడ్లుపనులు త్వరగా పూర్తి చేయండి

### మాజీ కార్పొరేటర్ ముద్దు లచ్చిరెడ్డి

**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** బి. యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎస్ కే డి నగర్ కాలనీలలో నూతన సీసీ రోడ్ల నిర్మాణం కొరకు రూ 29 లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరిగింది అట్టి రోడ్డు పనులు గుత్తేదార్ నిర్లక్ష్యం వల్ల ఆలస్యం అవుతుందని కాలనీవాసులు బి. యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి దృష్టికి తీసుకురావడంతో స్పందించిన లచ్చి రెడ్డి సంబంధిత ఇంజనీరింగ్ విభాగం డి ఈ కనకయ్య మరియు ఏఈ విగ్నేశ్వరి కలసి రోడ్డు పనులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గుత్తేదార వల్ల రోడ్డు నిర్మాణం పనులు ఆలస్యమైతుందని కాలనీ వాసులు తెలియజేయడంతో సంబంధిత అధికారులతో చర్చించడం జరిగిందని, వీలైనంత త్వరగా రోడ్డు పనులు మొదలు పెట్టడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది మరియు రోడ్డు నిర్మాణం పనులలో నాణ్యత పాటించాలని లెవెల్స్ సరి చూసుకుంటూ కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రావు, కో కన్వీనర్ రఘురాం నేత, ట్రెజరర్ కృష్ణారావు, కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు శ్రీనివాసరావు, లక్ష్మీనరసింహస్వామి ఆలయ సెక్రటరీ కాంతారావు, కార్యవర్గ సభ్యులు వెంకట్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, కాలనీ సభ్యులు వీరారెడ్డి, వెంకట్ రెడ్డి మరియు తదితరులు ఉన్నారు.



# జనగణన--2027 దేశ అభివృద్ధికి పునాది

## -జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



**వికారాబాద్ ప్రతినిధి మార్చి16( ప్రజా జ్యోతి):** జనగణన--2027 దేశ అభివృద్ధి పథకాల అమలుకు కీలకమని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. సోమవారం ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో జనగణన--2027 నిర్వహణ పై జిల్లా, మండల, మున్సిపల్ స్థాయి ఛార్జీ అధికారులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని అధికారులకు మార్గదర్శనం చేశారు. జనగణన రెండు దశల్లో జరుగుతుందని ఆయన తెలిపారు. మొదటి దశలో ఇళ్ల జాబితా (హౌస్ లిస్టింగ్) గృహ గణన మే 11 నుండి జూన్ 9, 2026 వరకు జరుగుతుందని, రెండవ దశలో జనాభా గణన ఫిబ్రవరి 2027లో నిర్వహించి మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారని చెప్పారు. ఈసారి జనగణనను దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌ల ద్వారా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునేందుకు ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ పోర్టల్ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. మొదటి దశలో ఇంటి నిర్మాణం, త్రాగునీరు, మురుగునీటి పారుదల, మరుగుదొడ్లు, వంటగది వంటి గృహ సౌకర్యాలతో పాటు మొత్తం 33 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ఎన్యూమరేటర్లు సేకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డీఆర్‌వో మాంగీ లాల్, తాండూర్ డీఆర్‌వో అనిత, ముఖ్య ప్రణాళిక అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత హెల్త్ క్యాంపు ద్వారా 302 మందికి పరీక్షలు :డాక్టర్ గోపాల్



**బషీరాబాద్ మార్చి 16 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 99 ప్రజాపాలన ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా బషీరాబాద్ మండలం నవల్గా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో గ్రామ ప్రజలు వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంలో డాక్టర్ గోపాల్ మాట్లాడుతూ ఉచిత క్యాంపుకు వచ్చిన రోగుల్లో మొత్తం 302 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. పురుషులు 112 మంది, మహిళల 190 మంది, గర్భిణి స్త్రీలు 62, పిల్లలు 20, 60 సంవత్సరాలు పైబడిన వారు 82 మంది, గుర్తించిన కేసులు నిర్ధారిత హై పవర్ టెన్షన్ 30, నిర్ధారిత డయాబెటిస్ 29 పరీక్షలు నిర్వహించామని అన్నారు. మొత్తం పరీక్షలు 175, తీవ్రమైన రక్తహీనత నలుగురు. ఈఉచిత హెల్త్ క్యాంపులో పాల్గొన్న డాక్టర్ జనరల్ మెడిసిన్ సాహితీ, ఆర్థోపెడిక్ డాక్టర్ పాండురంగ, గైనకాలజి డాక్టర్ విద్య, పెడిట్రిక్ డాక్టర్ శాంతప్ప, ఆప్త మైలేజ్ ఆఫీసర్ రమ్య, డెంటల్ డాక్టర్ రాములు క్యాంపుకు హాజరై వచ్చిన రోగులకు పరీక్షించి అవసరమైన వైద్య సేవలు అందించడం జరిగిందని పేర్కొన్నారు. నవల్గా పి హెచ్చి ఉచిత క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అన్ని విధులుగా సహాయ సహకారనందించిన గ్రామ సర్పంచ్ కు వార్డ్ మెంబర్స్ కు గ్రామ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఇట్టి క్యాంపు ని విజయవంతం చేసినందుకు గ్రామ సర్పంచుకు హృదయపూర్వక ధన్యవాదాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు గ్రామ ప్రజలు వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# ప్రపంచవ్యాప్తంగా శాంతి కోరుదాం

## -తాండూరులో ముస్లింలకు ఇఫ్తార్ విందు
## -రంజాన్ శుభాకాంక్షలు చెప్పిన తాండూరు ఎమ్మెల్యే బీఎమ్ఆర్



**తాండూరు మార్చ్ 16 ప్రజా జ్యోతి :-** ప్రస్తుతం పవిత్ర రంజాన్ మాసంలో జరుగుతున్న యుద్ధాలు తక్షణమే నిలిపివేసి ప్రపంచవ్యాప్తంగా ప్రశాంతంగా ఉండేలా అల్లాహ్ ను ప్రార్థిద్దామని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం రోజు తాండూరు పట్టణంలోని క్లాసిక్ గార్డెన్స్ లో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముస్లింలకు ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్షను విర మింపచేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూరంజాన్ మాసం అత్యంత పవిత్రమైనదనే సందేశాన్ని తెలుసుకోవలసిన అవసరం అందరిపై ఉందన్నారు. ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉపవాస దీక్షలు ఆచరించడం ద్వారా పేదవాడి ఆకలి బాధ ఎలా ఉంటుందో ప్రతి ఒక్కరికీ తెలుస్తుందన్నారు. మనకున్న దానిలో కొంత పేదలకు దానం చేయడం ద్వారా అల్లాహ్ ఆశీస్సులు లభిస్తాయని గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్ధాల వల్ల కనీస అవసరాల ఎంతోమంది పేదలు కూడ ఇబ్బంది పడే పరిస్థితి వచ్చిందన్నారు. రంజాన్ పండుగ చివరి నాటికి ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు ఆగిపోయి శాంతి సమాధానాలు విరసిల్లాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ పవిత్ర రంజాన్ మాసంలో అల్లాహ్ ను ప్రార్థించుదామని చెప్పారు. ఈ ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐని సన్మానించిన సర్పంచ్ ఉప సర్పంచ్

**బషీరాబాద్ మార్చి 16 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ శ్రీశైలం యాదవును సోమవారం ఎక్మాయి గ్రామ ప్రతినిధులు సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శశికళ మధు, ఉప సర్పంచ్ తుప్పుడు వెంకటయ్య, మాజీ ఎంపిటిసి కాశప్ప, వార్డ్ మెంబర్ శామప్ప , మధుసూదన్, రాములు కలిసి శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలో శాంతి భద్రత కాపాడుతూ ప్రజలకు న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




# రెడ్డి ఘనపూర్ లో ఆరు లక్షల సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్, ఉప సర్పంచ్



**బషీరాబాద్ మండలం మార్చి 16 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండలం రెడ్డి ఘనపూర్ గ్రామంలో ఎంజీఎన్ఆర్ ఈజిఎస్ ఆరు లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులు సర్పంచ్ ఉప సర్పంచ్ ప్రారంభించారు, ఈ సందర్భంలో సర్పంచ్ మాట్లాడుతూ తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో గ్రామాన్నిఅభివృద్ధి చేస్తానని అన్నారు. ఇంకా నిధులు తీసుకువచ్చి గ్రామాన్నిఅభివృద్ధిలో ముందు ఉంచుతామని పేర్కొన్నారు. మా ఎమ్మెల్యే గ్రామానికి సీసీ రోడ్స్ నిధులు మంజూరు చేయించినందుకు వారి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. మా గ్రామానికి ఇంకా అధిక నిధులు ఇవ్వాలి అని గ్రామ ప్రజలు వాడు మెంబర్లు పెద్దలు అందరూ అందరు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి ఉప సర్పంచ్ వాడు మెంబర్లు గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు

# విహారయాత్ర కు వెళ్ళిన మోత్కూర్ ఎంపిపియస్ విద్యార్థులు



**దోమ మార్చి 16 ( ప్రజా జ్యోతి ) :** వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని ఎంపిపియస్ పాఠశాల మోత్కూర్ ఆధ్వర్యంలో 35 మంది విద్యార్థులతో సహ ప్రధానోపాధ్యాయులు కే పాండు మరియు ఉపాధ్యాయ బృందం వి.చక్రవర్తి, వి.పాండురంగాచారి,ఎం.నర్సిములు,ఆర్.రవి, ఎం.అశోక్ లు విహారయాత్ర కు వెళ్ళడం జరిగింది. ఈ అవకాశాన్ని విద్యార్థులకు కల్పించడం ద్వారా విద్యార్థుల్లో ఆధ్యాత్మిక అవగాహన, సాంస్కృతిక వారసత్వం పట్ల గౌరవం కలిగించేందుకు ప్రత్యేక కృషి చేశారు. ఈ యాత్రలో పవిత్ర పుణ్య క్షేత్రాలైన : బాసర -- శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయం,శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్, కొండగట్టు -- ఆంజనేయ స్వామి దేవాలయం, వేములవాడ -- శ్రీ రాజరాజేశ్వర (మల్లికార్జున స్వామి) ఆలయం, కొమురవెల్లి -- శ్రీ మల్లన్న (మల్లికార్జున స్వామి) దేవాలయం,లక్ష్మీ నరసింహ దేవాలయం,వేములవాడ, యాదగిరిగుట్ట -- శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ను సందర్శించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు పాండు తెలిపారు.

## కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ సిపిఆర్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న కంజర్ల విజయలక్ష్మి యాదవ్



**బషీరాబాద్ మార్చి 16 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం మండల కేంద్రంలో కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ సిపిఆర్ శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కంచర్ల విజయలక్ష్మి యాదవ్ పాల్గొనడంజరిగిందిబషీరాబాద్ మండల కేంద్రంలో జగదీష్ ఆధ్వర్యంలో కంజర్ల విజయలక్ష్మి యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం సిపిఆర్ (కార్డియో పల్మోనరి రిసోసిటేషన్)అవగాహన మరియుశిక్షణశిబిరంవి జయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన యువత, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని సి పి ఆర్ శిక్షణను ఆసక్తిగా నేర్చుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో గుండె ఆగిపోయినప్పుడు లేదా శ్వాస ఆగినప్పుడు సి పి ఆర్ ద్వారా ప్రాణాలను ఎలా కాపాడవచ్చో నిపుణులు ప్రాక్టికల్‌గా వివరించారు. ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, సమాజంలో ప్రతి ఒక్కరికి సి పి ఆర్ గురించి అవగాహన ఉండటం చాలా అవసరం అని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా తాండూర్ నియోజకవర్గం లోని వివిధ గ్రామాల్లో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్. ఆత్మ కమిటీ చైర్మనశంకర్ రెడ్డి. ఎస్ఐ శ్రీశైలం యాదవ్. జిల్లా మహిళా అధ్యక్షురాలు జానకి. వికారాబాద్ జనరల్ సెక్రెటరీ. అనిల్ కుమార్ గౌడ్,సర్పంచ్ శాంతి గోపాల్ , ఆర్ఎంపీ డాక్టర్ జైరామ్ చారి ఆర్ఎంపీ డాక్టర్ శ్యామ్ రావు ఎన్ ఎస్ యు ఐ షేక్ సైబాస్. సల్మాన్ అనిల్ కుమార్ గౌడ్ మధుసూదన్ గౌడ్ శ్రీనివాస్ రమేష్ దాదా మొగులప్ప, ఉపాధ్యాయులు యువకులు తదితరులు పాల్గొన్నారు.